ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
యాదాద్రి భువనగిరి
3
మంగళవారం 20 ఫిబ్రవరి 2024



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.157	228	259
సూర్యాపేట	రూ.150	210	240
నల్లగొండ	రూ.160	230	260

ఉష్ణోగ్రత గరిష్ఠం 35.0 । కనిష్ఠం 19.4

కూరెళ్ల సేవలకు నా సెల్యూట్



కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయ నూతన భవన ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

- రాజ్‌భవనే ఇక్కడికి తరలివచ్చింది
- తెలంగాణలోనే వెల్లంకికి ప్రత్యేక స్థానం
- భావితరాలకు పుస్తకాలు అందించడం కూరెళ్ల గొప్పతనం
- గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

యాదాద్రి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి)/రామన్నపేట: రాష్ట్రంలోనే వెల్లంకి గ్రామానికి ప్రత్యేక స్థానం దక్కిందని, గ్రంథాలయాలకు కూరెళ్ల విఠలాచార్య చేస్తున్న సేవలకు తాను సెల్యూట్ చేస్తున్నానని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని వెల్లంకిలో ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె ప్రసంగిస్తూ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయంతో భావితరాలకు పుస్తకాలను అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈరోజు చాలా పనుల్లో ఉన్నా గ్రంథాలయాన్ని ప్రారంభించాలని వచ్చానని, మహానుభావుడు ఆచార్య కూరెళ్లని కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వెల్లంకి గ్రామానికి రాజ్‌భవనే వచ్చిందని, మన్ కీ బాత్ కార్యక్రమంలో వెల్లంకి గ్రామాన్ని, ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని ప్రస్తావించడంపై ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. యువత పోటీ పరీక్షలకు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో వెల్లంకి ఒక ప్రత్యేక స్థానం సంపాదించిందని, ఆచార్య కూరెళ్ల ప్రతి ఒక్కరికీ రోల్ మోడల్‌గా నిలిచారన్నారు. గ్రంథాలయాలకు కూరెళ్ల విఠలాచార్య చేస్తున్న సేవల పట్ల, రాబోయే తరాలకు పుస్తకాలు అందించటంపై వారికి సెల్యూట్ చేస్తున్నానన్నారు. గవర్నర్ రావడంపై కూరెళ్ల విఠలాచార్య కవితతో కీర్తించారు. కార్యక్రమానికి సహకరించిన జస్టిస్ లక్ష్మణ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. అనంతరం గవర్నర్‌ను కూరెళ్ల కుటుంబసభ్యులు సన్మానించారు. కూరెళ్ల గ్రంథాలయానికి రూ.10,63,470 మంజూరు చేసిన రాష్ట్ర గవర్నర్ కూరెళ్ల విఠలాచార్యకు చెక్కు అందజేశారు. సాయంత్రం 6.55కు వెల్లంకి గ్రామానికి రోడ్డు మార్గంలో వచ్చిన గవర్నర్ రాత్రి 7.30కు రాజ్‌భవన్‌కు బయలుదేరారు.

అందరికీ జ్ఞానం పంచాలన్నదే విఠలాచార్య అభిమతం

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్



జ్ఞానాన్ని అందరికీ పంచాలనేదే ఆచార్య డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అభిమతమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కూనూరు లక్ష్మణ్ అన్నారు. ఆచార్య కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయంలోని సాయి సభా మందిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ లక్ష్మణ్ మాట్లాడుతూ ఒక పని చేయాలంటే ఎంత కష్టమో అందరికీ తెలుసని, అలాంటిది గ్రంథాలయాన్ని ప్రారంభించే బృహత్కార్యాన్ని విఠలాచార్య ప్రారంభించి సఫలీకృతులయ్యారన్నారు. కర్త, కర్మ క్రియ అంతా ఆయనేనని కొనియాడారు. గ్రంథాలయాల ఏర్పాటు సమాజానికి కావాలని, 60ఏళ్ల క్రితం పుస్తక ప్రాముఖ్యాన్ని గమనించి గ్రంథాలయాలను ప్రారంభించాలని అనుకున్నారని తెలిపారు. వట్టికోట ఆల్వార్‌స్వామి, స్వామి రామానంద తీర్థ వంటి ప్రముఖులు గ్రంథాలయోద్ధరణకు కృషి చేశారని, వారి బాటలోనే విఠలాచార్య 1984లో వెల్లంకిలో గ్రంథాలయాన్ని ప్రారంభించారని, ఆయనకు పద్మశ్రీ అవార్డు రావడం అందరికీ గర్వకారణమన్నారు.



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్

ఎక్కడకెళ్లినా పల్లెలకు రావాలి: కూరెళ్ల విఠలాచార్య



ఎక్కడికి వెళ్లినా రెండు, మూడు ఏళ్లకైనా ఒకసారి అందరం పల్లెకు రావాలని, పల్లెలో పుట్టినందుకు ఎంతోకొంత పల్లెటూర్లకు సేవ చేయాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అన్నారు. తనకు వచ్చిన అవార్డులు పల్లెటూరికే అంకితమని, తన ఆస్తి గ్రంథాలయమేనని అన్నారు. తనకు మంచి శిష్యులు ఉన్నారని, గ్రంథాలయంలోని పుస్తకాలను సాహితీ మిత్రులు ఇచ్చారన్నారు. ఇదంతా ఒక్కరితోకాదని, అందరూ కలిస్తేనే నెరవేరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు ప్రకటించిన రూ.25లక్షలకు మరో రూ.25లక్షలు కలిపి గ్రంథాలయాల అభివృద్ధికి వెచ్చిస్తానని అన్నారు. సినీ గేయ రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ తాను పుట్టిన చల్లగరిగ గ్రామంలో గ్రంథాలయం నిర్మిస్తున్నానని, తన సినీ జీవితంలోని సాహితీ ప్రక్రియకు గ్రంథాలయమే కారణమన్నారు. తన పాటకు మూలం తన ఊరి గ్రంథాలయమే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య, రచయితలు, కవులు సాహితీ ప్రియులు పాల్గొన్నారు. కార్యక్రమాల్లో గవర్నర్ కార్యదర్శి సురేంద్రమోహన్, కలెక్టర్ హనుమంతు కే. జెండగె, అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య, గ్రంథాలయ అధ్యక్షుడు కూరెళ్ల నర్సింహాచారి, నర్మద, తపతి, సరస్వతి, ఆర్డీవో శేఖర్‌రెడ్డి, కవులు, రచయితలు పాల్గొన్నారు.

తెలంగాణలో పాగాకు యత్నం



బహిరంగ సభకు సిద్ధమైన వేదిక

- లోక్‌సభ ఎన్నికల్లో 10 స్థానాలపై బీజేపీ గురి
- నేటి నుంచి విజయసంకల్ప యాత్ర
- యాత్రలో బీఆర్ఎస్, బీజేపీ పొత్తుపై స్పష్టత

పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 10 స్థానాల్లో పాగా వేయాలని బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ మరో రెండు నెలల్లో వెలువడనుంది. ఈ నేపథ్యంలో అన్ని ప్రధాన పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మరోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించేందుకు బీజేపీ అధిష్ఠానం ప్రణాళికలు రూపొందించింది. ఈ మేరకు జాతీయ స్థాయి సమావేశాల్లో దేశవ్యాప్తంగా 400 ఎంపీ స్థానాలను కైవసం చేసుకునేలా పార్టీ నేతలు సంసిద్ధులు కావాలని అధిష్ఠానం పిలుపునిచ్చింది.

- (ఆంధ్రజ్యోతి, యాదాద్రి)

రాష్ట్రంలో మొత్తం 17 ఎంపీ స్థానాలు ఉన్నాయి. రాజకీయ పరిస్థితులను అనుకూలంగా మలుచుకొని 10 స్థానాల్లో గెలుపొందేందుకు అధిష్ఠానం గురిపెట్టింది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విజయ్ సంకల్ప యాత్రను నిర్వహించాలని నిర్ణయించింది. ఈనెల 20వ తేదీ నుంచి 10 రోజుల పాటు జిల్లాలో ఈ యాత్ర కొనసాగనుంది. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం భువనగిరి నుంచి మంగళవారం యాత్రను ప్రారంభించనుంది. ఈ మేరకు బీజేపీ నేతలు యాత్రకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రోడ్‌మ్యాప్ కూడా సిద్ధం చేశారు. సాయంత్రం 4గంటలకు జరిగే ఈ కార్యక్రమాన్ని గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడనున్నారు. అనంతరం ఈ యాత్ర గుట్టవరకు చేరుకుంటుంది. 21న ఆలేరు, ఆత్మకూరు, మోత్కురులో యాత్ర నిర్వహించనున్నారు. 22న రామన్నపేట, చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల్లో యాత్ర కొనసాగి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోకి అడుగుపెట్టనుంది.

ఐదు క్లస్టర్లుగా యాత్ర

బీజేపీ తలపెట్టిన విజయసంకల్ప యాత్ర ఐదు క్లస్టర్లలో కొనసాగనుంది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లోని, నాలుగైదు నియోజకవర్గాలను కలిపి ఒక క్లస్టర్‌గా విభజించారు. భువనగిరి క్లస్టర్ పరిధిలో భువనగిరి, నల్లగొండ, హైదరాబాద్, మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇదే మాదిరి పలులోక్‌సభ నియోజకవర్గాలకు కలిపి క్లస్టర్లుగా ఏర్పాటుచేశారు. విజయ్ సంకల్ప యాత్రలో ప్రతి నియోజకవర్గంలో పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు పాల్గొననున్నారు. ప్రధానంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి ఈటల రాజేందర్, బీజేపీ జాతీయ కార్యదర్శి బండి సంజయ్‌కుమార్, మాజీ మంత్రి డీకే.అరుణ, డాక్టర్ కె.లక్ష్మణ్ హాజరుకానున్నారు. ఏ నియోజకవర్గాల్లో ఎవరెవరు ఎప్పుడెప్పుడు పాల్గొనాలనే రోడ్‌మ్యాప్‌ను అధిష్ఠానం సిద్ధం చేసింది. సదరునేతలకు కార్యక్రమాల వివరాలను కూడా అందజేసింది. షెడ్యూల్ ప్రకారం ఆయా నేతలు సభల్లో పాల్గొననున్నారు.

కోటి మందిని కలవడమే లక్ష్యం

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులను అనుకూలంగా మలుచుకునేందుకు బీజేపీ అగ్రేతలు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కోటి మందిని కలవాలనే లక్ష్యంతో విజయ్ సంకల్ప యాత్రను నిర్వహించనుంది. భారీ బహిరంగసభలు కాకుండా కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఒక రకంగా ఈ యాత్ర మొదటి విడత చేపట్టే ప్రచారంగా బీజేపీ భావిస్తోంది. పదేళ్లలో బీజేపీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా జరిగిన అభివృద్ధి పనులతో పాటు రాష్ట్రానికి చేసిన ఆర్థిక సహాయాన్ని కూడా ఈ సభల్లో నాయకులు వివరించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఆ పార్టీ అధిష్ఠానం పెద్దలు రాష్ట్రంలోని సీనియర్ నేతలతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇటీవల పార్టీలో చేరిన నేతలతో పాటు, సీనియర్ నేతల కలయికతో బూత్ కమిటీలు, మండల కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పొత్తుపై స్పష్టత వచ్చే అవకాశం

బీజేపీ చేపట్టిన ఈ యాత్రలో రాజకీయపరమైన పలు నిర్ణయాలపై అధిష్ఠానం నుంచి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా ప్రస్తుతం బీఆర్‌ఎస్‌తో బీజేపీ పొత్తు ఉంటుందన్న ఊహాగానాలకు తెరదించేందుకు ఈ యాత్రలో అధిష్ఠానం పెద్దలతో స్పష్టత ఇచ్చేలా రాష్ట్ర నాయకత్వం సిద్ధమైంది. ఇటీవల జరిగినఅసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు బీజేపీ మద్దతు ఉందన్న భావంతో భారీగా ఎమ్మెల్యే సీట్లు తగ్గాయని, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పొత్తులపై స్పష్టత ఇచ్చి కదన రంగంలోకి దూసుకెళ్లాలని పార్టీ నేతలు భావిస్తున్నారు.

విజయ్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

మాజీ ఎంపీ బూరనర్సయ్యగౌడ్

యాదాద్రి, ఫిబ్రవరి 19(ఆంధ్రజ్యోతి): విజయ్ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ బూరనర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశం పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కావాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో 10 రోజుల పాటు 119 నియోజకవర్గాల్లో విజయ్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 20న భువనగిరి నుంచి ప్రారంభించనున్న ఈ యాత్రలో ముఖ్య అతిథిగా గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్, మాజీ మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రాజాసింగ్, తదితరులు హాజరవుతారని తెలిపారు. భువనగిరిలో సాయంత్రం 4గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశామన్నారు. ఈ యాత్ర జిల్లాలో మూడురోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ నెల 25న రాష్ట్రానికి అమిత్‌షా రానున్నారని, యాత్రలో ఎక్కడో ఒక దగ్గర పాల్గొంటారని తెలిపారు. భువనగిరి జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో సభ ఏర్పాట్లు పూర్తిచేశామని, సభకు పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూరనర్సయ్యగౌడ్

బీఆర్‌ఎస్‌తో బీజేపీ పొత్తు తప్పుడు ప్రచారం

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌తో పొత్తుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పార్టీని బద్నాం చేసేందుకు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కుట్ర చేస్తోందని కాసం వెంకటేశం విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్వేతపత్రాల పేరుతో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాని ఎలా గట్టెక్కిస్తారో, సంక్షేమ పథకాలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టం చేయాలన్నారు. గత ప్రభుత్వ తప్పులు గుర్తించి, అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, నాయకులు చందామహేందర్‌గుప్త, జగన్మోహన్‌రెడ్డి, ఉమాశంకర్‌రావు, సుర్వి లావణ్య, బలరాం, పాల్గొన్నారు.

‘పాతగుట్ట’ బ్రహ్మోత్సవాలకు శ్రీకారం



పాతగుట్ట ఆలయంలో స్వస్తిపుణ్యాహవాచన పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 19: యాదగిరిగుట్ట అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో వార్షిక తిరుకల్యాణోత్సవ బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. పాతగుట్ట ప్రధానాలయంలో స్వయంభువులను కొలిచిన ఆచార్యులు మండపంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు, వజ్రాభరణాలతో దివ్యమనోహరంగా శేషవాహన సేవలో అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. అర్చకబృందం, వేదపండితులు, రుత్వికుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ దేవతల సేనానాయకుడు విశ్వక్సేనుడికి తొలి పూజలతో స్వస్తిపుణ్యాహవాచన ఘట్టాల ను నిర్వహించారు. పుణ్యాహవాచన మంత్ర జలంతో ఆలయ పరిసరాలను వేదమంత్ర పఠనాల నడుమ శుద్ధి చేశారు. అనంతరం మహోత్సవాల ఆరంభ సూచకంగా పాతగుట్ట గర్భాలయంలో కొలువుదీరిన స్వయంభూ లక్ష్మీనరసింహుడికి, మండపంలో ఉత్సవమూర్తులకు, నిర్వాహకులకు దీక్షా కంకణధారణ చేశారు. స్వామి సన్నిధిలో వారంరోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలు నిర్విఘ్నంగా కొనసాగాలని కాంక్షిస్తూ దేవతల సర్వసైన్యాధ్యక్షుడు విశ్వక్సేనుడికి తొలిపూజలు నిర్వహించారు. సాయంత్రం అంకురార్పణ, మృత్సంగ్రహణ పర్వాలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో మట్టి పాలికలలో శాస్త్రోక్త పూజల నడుమ తెచ్చిన పుట్టమట్టితో నింపి నవధాన్యాలనువిత్తి అంకురారోహణ పర్వాలు నిర్వహించారు. తొలి రోజు బ్రహ్మోత్సవ పూజా కైంకర్యాలను దేవస్థాన ప్రధానార్చకుడు నల్లన్‌థిఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, అర్చకబృందం నిర్వహించగా ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, ఏఈవో గజ్వేల్ రమేశ్‌బాబు, పర్యవేక్షకుడు రాయిగిరి విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, యాదగిరీశుడిని రాష్ట్ర దేవాదాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి సునీల్‌శర్మ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ముందుగా ప్రధానాలయ ముఖమండపంలోని ధ్వజస్తంభానికి, బలిపీఠానికి మొక్కి, గర్భాలయంలోని స్వయంభువులను దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. ప్రధానాలయ ముఖమండపంలో ఉత్సవమూర్తుల చెంత సువర్ణ పుష్పార్చన పూజల్లో పాల్గొన్నారు.

● బ్రహ్మోత్సవాల్లో నేడు

20వ తేదీ మంగళవారం ఉదయం ధ్వజారోహణం, సాయంత్రం దేవతాహ్వానం, భేరీపూజహవనం.



యాదగిరిక్షేత్రంలో హరిహరులకు విశేష పూజలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో సోమవారం హరిహరులకు విశేష పూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. స్వయంభూ పాంచనారసింహుడు కొలువైన ప్రధానాలయంలో శ్రీవైష్ణవ పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామికి స్మార్త సంప్రదాయరీతిలో నిత్యపూజా కైంకర్యాలు కొనసాగాయి. వేకువజామున సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన ఆచార్యులు పంచామృతాలతో నిజాభిషేకం జరిపి తులసీదళాలతో సహస్రనామార్చనలు నిర్వహించారు. సాయంత్రం వేళ అలంకార వెండి జోడుసేవలు, సహస్రనామార్చనలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. కొండపైన అనుబంధ శివాలయంలో పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామిని, మహామండపంలోని స్ఫటికమూర్తులకు అర్చకులు పంచామృతాలతో అభిషేకం చేశారు.

సమస్యలపై దృష్టి సారించాలి



‘ప్రజావాణి’లో ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్న అదనపు కలెక్టర్లు

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 19 : వివిధ సమస్యలపై ప్రతీ వారం ప్రజావాణిలో ప్రజల నుంచి అందే అర్జీలను పరిష్కరించేందుకు అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్లు ఏ భాస్కర్‌రావు, జీ వీరారెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా 21 దరఖాస్తులు స్వీకరించారు. ఏవిధమైన సమస్యలు ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అధికంగా రెవెన్యూ శాఖకు చెందినవి 12 దరఖాస్తులు రాగా పంచాయతీ 6, మునిసిపాలిటీ, టౌన్ ప్లానింగ్, వైద్య శాఖలకు చెందినవి ఒక్కొక్కటీ అందాయి. గత ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పట్టాలు ఇప్పించాలని భువనగిరి, బీబీనగర్‌కు చెందిన బాధితులు అదేవిధంగా నేలపట్లలో శాలివాహన సంఘం భవన స్థలాన్ని కబ్జాకు గురికాకుండా కాపాడాలని గ్రామస్థులు, సదరం ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని ఆత్మకూర్(ఎం) మండలం రహీంఖాన్‌పేటకు చెందిన దివ్యాంగుడు వెంకటయ్య దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎస్.శోభారాణి, డీఆర్డీవో ఎం.ఏ.కృష్ణన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సీ జగన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డ్యూటీ టైంలో ఎందుకొచ్చావ్: అదనపు కలెక్టర్

విధి నిర్వహణలో ఉండాల్సిన ఉపాధ్యాయుడు సెలవు పెట్టకుండా ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌కు రావడంతో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే ఆత్మకూర్(ఎం) ఉన్నత పాఠశాల హెచ్ఎం తీపిరెడ్డి గోపాల్‌రెడ్డిపై పాఠశాల ఉపాధ్యాయుడు కే గోపాల్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఎస్ఎంసీ తీర్మానాలు, అనుమతి లేకుండా నిధులు దుర్వినియోగం చేశాడని, తన సన్నిహితులైన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్ లేకున్నా సెలవులు మంజూరు చేస్తున్నాడని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. దరఖాస్తును పరిశీలించిన అదనపు కలెక్టర్ ప్రజావాణి ప్రజల కోసమే కానీ, అధికారుల కోసం కాదని, విధులు నిర్వహించే సమయంలో ఇక్కడికి ఎందుకు వచ్చావు? అసలు సెలవులో ఉండి ఇక్కడకు వచ్చావా? లేదా అని ప్రశ్నించారు. సెలవు మంజూరు అయ్యిందో? కాలేదో? అని అక్కడే ఉన్న విద్యాశాఖ ఏడీ ప్రశాంత్‌రెడ్డిని విచారించమని ఆదేశించారు. ఈ మేరకు ఫోన్ ద్వారా విచారించగా సెలవు మంజూరు కాలేదని తేలడంతో తక్షణమే విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు తొలుత సస్పెండ్‌కు ఆదేశించి తర్వాత షోకాజ్‌కే పరిమితం చేశారు. కాగా మంగళవారం షోకాజ్ అందజేస్తున్నట్టు ఏడీ తెలిపారు. ఇదిలా ఉండగా తనకు సీఎల్ మంజూరు అయ్యిందని కే.గోపాల్ ధీమా వ్యక్తం చేయడం గమనార్హం.

ముహూర్తం ఖరారు

28న భువనగిరి చైర్మన్, వైస్‌చైర్మన్ల ఎన్నిక

24న కౌన్సిలర్లకు నోటీసులు జారీ

ఉత్తర్వులు జారీచేసిన ఎన్నికల సంఘం



యాదాద్రి, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : భువనగిరి మునిసిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎంపికకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 28న ఉదయం 11 గంటలకు మునిసిపల్ కార్యాలయంలో ప్రత్యేకసమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ నెల 24న కౌన్సిలర్లకు జిల్లా యంత్రాంగం నోటీసులు జారీచేయనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సీ పార్థసారధి ఉత్తర్వులు జారీచేశారు. ఇదిలా ఉండగా జనవరి 23వ తేదీన మాజీ మునిసిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్‌చైర్మన్ చింతల కిష్టయ్యపై ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లతో పాటు సొంతపార్టీకి చెందిన కౌన్సిలర్లు ఇటీవల అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మునిసిపాలిటీలో మొత్తం 35 మంది కౌన్సిలర్లు, ఎక్స్‌అఫీషియో మెంబర్‌గా ఎమ్మెల్యే ఉన్నారు. మొత్తం 35 మందిలో 31 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి తీర్మానానికి మద్దతు తెలపడంతో చైర్మన్, వైస్‌చైర్మన్లు పదవులను కోల్పోవాల్సి వచ్చింది. తాజాగా నూతనంగా పాలకమండలిని ఎన్నుకునేందుకు ఎన్నికల సంఘం తేదీని ఖరారుచేసింది. ఈ నెల 28న ప్రత్యేక సమావేశంలో కౌన్సిలర్ల ఓటింగ్ ద్వారా చైర్మన్, వైస్‌చైర్మన్‌ను ఎన్నుకోనున్నారు. అవిశ్వాస తీర్మానానికి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన భువనగిరి ఆర్డీవో అమరేందర్, చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక అధికారిగా ఉండనున్నారు. మరోవైపు చైర్మన్, వైస్‌చైర్మన్ పదవులను దక్కించుకునేందుకు బీఆర్‌ఎస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు జోరుగా చర్చలు ప్రారంభించారు.

A VI ANAND FANTASY
From the Director of
SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,12.30,3.15,5.50,8.30,11.00	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,1.50,4.50,7.50,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,10.45,1.20,4.15,7.15,10.20	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,7.30,10.30	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.40,4.40,7.40,10.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05,2.05,5.05,8.05,11.00	Cinepolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.35,10.45	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.20,7.50,10.50	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.35,10.45	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50,1.50,7.50,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.40,1.40,4.40,7.40,10.40	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,1.30,5.25,7.50,10.50	Cinepolis సుధా - శాలిబండ 10.30,1.40,8.00,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.10,4.10,7.10,10.10	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.20,7.30,10.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.20,1.20,4.20,7.20,10.20	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.25,4.25,7.20,10.15	టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.40,1.40,4.40,7.40,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.40,7.30,10.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
PVR ఎస్2 వోమ - మల్లాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,10.30,12.30,1.30,3.30, 1.30,6.30,7.30,9.30,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40,1.40,4.40,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,1.30,7.30,10.30	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
ముక్త 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	SVసినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
PVR ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
పూర్ణ - మహబూబాబాద్
దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
జయా డీలక్స్ - పరకాల
MRR అశ్విని - తొర్రూరు
లక్ష్మి ఎ/సి - మరిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
భవాని ఎ/సి - కాజీపేట్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
సాయి బాలాజీ - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
ఉదయభాస్కర్ - భద్రాచలం

కరీంనగర్
మమత 70 - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీ రామ సినిమాస్ - హుస్నాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్
విజయ్ - నిజామాబాద్
గీతా - నిజామాబాద్
PVR వేజమాల్ - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూరు
వి. శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ 70 - వనపర్తి
మల్టిప్లెక్స్ - గద్వాల్
మనోహర్ 70 - నారాయణపేట్
శ్రీ సాయిరాం - అచ్చంపేట
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - ఆమనగల్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
వనయాంబ - ముక్తిహేడు
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్టోస్ మల్టీప్లెక్స్ - మిర్యాలగూడ
సప్న ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
మల్లేశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ 70 - దేవరకొండ
అచ్చిరెడ్డి - హాలియా
శ్రీనివాస 70 - చౌటుప్పల్

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంద - లక్సెట్టిపేట

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
వెంకటేశ్వర - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
మైహోమ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శైలజా - వికారాబాద్
శ్రీ తిరుమల - తాండూరు
శ్రీభవాని ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ల


రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
మురళి - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
పద్మావతి 70 - కర్నగి
కుమార సంగమేశ్వర - సింధనూర్
అపర్ణ 70ఎంఎం - మాన్వి
లక్ష్మీ వెంకటేశ్వర - దేవదుర్గ

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో
CONTACT:9246647336

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



CONTACT NO: 6309706910

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి- కూకట్‌పల్లి
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | BR హైటెక్ - మాదాపూర్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా
PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	Cinepolis మంత్రామాల్- అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	PVR ఎస్2 వోమ - మల్లాపూర్	Cinepolis సుధా - శాలిబండ	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	TIVOLI టివోలి - సికింద్రాబాద్	షా షహెన్‌షా - చింతల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	INIARA వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ASIAN ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | మహాలక్ష్మి 70 ఎంఎం -కొత్తపేట | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్	జె.పి.సినిమాస్ - చందానగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	Cinepolis మంత్రామాల్- అత్తాపూర్	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR ఎస్2 వోమ - మల్లాపూర్	TIVOLI టివోలి - సికింద్రాబాద్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ASIAN ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	INIARA వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	MOVIETIME మూవీటైమ్ - అమీర్‌పేట	ASIAN ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI VIJAYA FILMS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	Cinepolis మంత్రామాల్- అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	Cinepolis సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR ఎస్2 వోమ - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	Cinepolis మంత్రామాల్- అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	Cinepolis సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
PVR ఎస్2 వోమ - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

జయశంకర్ వర్సిటీ వీసీ పదవికి గట్టి పోటీ!

- 28 మంది దరఖాస్తు.. వడపోత తర్వాత ఎంపిక

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ పదవికి గట్టి పోటీ నెలకొంది. ఏకంగా 28 మంది దరఖాస్తు చేసినట్లు సమాచారం. వీసీ పోస్టు కోసం ఈ నెల రెండో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా దరఖాస్తులకు సోమవారంతో గడువు ముగిసింది. 28 మంది దరఖాస్తు చేసినా... ప్రధాన పోటీ నలుగురైదుగురి మధ్యే ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వర్సిటీలో పరిశోధన విభాగం డైరెక్టర్(డీఆర్)గా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన ఆర్. జగదీశ్వర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జగదీశ్వర్‌ది కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండలం. ఐదేళ్లు డీఆర్‌గా పనిచేసిన అనుభవం ఉండటంతో వీసీ రేసులో ముందు వరుసలో ఉన్నారు. సీనియర్ ప్రొఫెసర్ ఎం.గోవర్ధన్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు నేతృత్వంలోని స్ర్కీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించి.. ముగ్గురి పేర్లతో షార్ట్‌లిస్టు తయారుచేసి సీఎంకు పంపించనుంది. చివరిగా వీసీ నియామకాన్ని గవర్నర్ ఫైనల్ చేస్తారు. మొత్తం మీద వర్సిటీ వీసీ నియామకం పారదర్శకంగా నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.


ట్రైకార్ సబ్సిడీ స్వాహా!

(మొదటిపేజీ తరువాయి)

సుమారు రూ.130 కోట్ల నిధులు కేటాయించగా.. అందులో రూ.40 కోట్లకు పైగా సబ్సిడీ నిధులు స్వాహా అయినట్టు సమాచారం. ఈ పథకం కింద.. గిరిజన సహకార ఆర్థిక సంస్థ(ట్రైకార్) ద్వారా ఒక్కొక్క యూనిట్‌కు రూ.10 లక్షల నుంచి రూ.40లక్షల దాకా ఇస్తారు. యూనిట్ ఏర్పాటుకు అయ్యే మొత్తంలో 10 శాతాన్ని.. లబ్ధిదారులు తమ వాటా ధనంగా తొలుత ఏదైనా జాతీయ బ్యాంకులో జమచేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ ఇస్తుంది. మిగిలిన 30 శాతాన్ని బ్యాంకులు రుణం రూపంలో ఇస్తాయి. రుణానికి అర్హులైన వ్యక్తులు లేదా జేఎల్ గ్రూపులు సమీప జాతీయ బ్యాంకులో ఖాతా తెరిచి, తమ వాటా 10 శాతం అందులో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఆ తరువాత రెండుమూడు దశల్లో బ్యాంకు.. సదరు యూనిట్‌కు సామగ్రి అందించే సంస్థల పేరు మీద మాత్రమే చెక్కులు అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వ రాయితీ 60 శాతం. ఇదీ పథకం స్వరూపం. దీని కింద.. తెలంగాణలోని ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటీడీఏ, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఐటీడీఏల ద్వారా 2020-22లో సుమారు రూ.130కోట్లకు పైగా రుణాలు మంజూరు కాగా.. రూ.62 కోట్ల సబ్సిడీ నిధులు విడుదల చేసినట్లు సమాచారం.

పక్కదారి ఇలా..

నిబంధనల ప్రకారం.. బ్యాంకులు గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఐటీడీఏ పీవోల ప్రత్యేక ఖాతాలకు సబ్సిడీ మొత్తాన్ని జమ చేస్తాయి. ఐటీడీఏ పీవోలు.. ఎంపికైన లబ్ధిదారుల ఖాతాకు సబ్సిడీని జమ చేయాలి. కానీ, బ్యాంకు ఇచ్చే 30శాతం రుణంతో సంబంధం లేకుండా కేవలం సబ్సిడీ డబ్బులతో యూనిట్లకు కావాల్సిన సామగ్రిని లబ్ధిదారులకు ఐటీడీఏ అధికారులే అంటగడుతున్నారు. చాలా చోట్ల పాత సామగ్రిని ఇచ్చి, లబ్ధిదారులతో సంతకాలు చేయించుకుని వెళ్తున్నారు. సరైన సామగ్రి లేక తర్వాత ఆ యూనిట్లు మూలనపడుతున్నాయి. ఉదాహరణకు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని కొత్తగూడలో శ్రీముసలమ్మ ట్రైబల్ జేఎల్ గ్రూపునకు దాల్ మిల్ యూనిట్ కోసం రూ.40లక్షలు మంజూరయ్యాయి. స్థానిక ఇండియన్ బ్యాంకులో ఖాతా తెరిచి తమ వాటాధనం 10 శాతం (రూ.4 లక్షలు) జమ చేశారు. నిబంధనల ప్రకారం దాల్ మిల్ యంత్రాల కొనుగోలు డబ్బులను బ్యాంకు ద్వారా చెల్లించాలి. కానీ, ఆ యంత్రాలను ఓ మధ్యవర్తి ద్వారా ఐటీడీఏ అధికారులే కొనుగోలు చేసి తూతూమంత్రంగా మిల్లును ఏర్పాటు చేశారు. సుమారు రూ.8 లక్షల వరకూ ఖర్చు చేసినట్టు లెక్కలు చూపారు. ట్రయల్ రన్ పేరుతో ఆ యూనిట్‌ను మూడు రోజులు నడిపించిన సభ్యులు.. ముడి సరుకులు లేకపోవటంతోపాటు ఇంకా రావాల్సిన ఇతర యంత్రాలు లేక మిల్లును మూసేశారు. నాలుగేళ్లుగా ఆ దాల్ మిల్ నడవటం లేదు. మిగతా సబ్సిడీ సొమ్ము ఏమైందో ఎవరికీ తెలియదు. కాగా, గ్రూపు వాటాధనంగా బ్యాంకులో ఉన్న రూ.4 లక్షల్లో రూ.2.50 లక్షలు యూనిట్ కోసం ఇచ్చిన బంగ్లా మరమ్మతుల కోసమని కాంట్రాక్టర్ రంజిత్‌కు ఐటీడీఏ ఏపీవో ఆదేశాలతో ఇచ్చినట్లు గ్రూపు సభ్యులు 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఇప్పటి వరకు ఆ డబ్బులు తిరిగివ్వలేదు. అలాగే.. భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని పాల్వంచ మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన గిరిజనులకు శ్రీరాయకపోడు ట్రైబల్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎంఎస్ఎంఈ గ్రూపునకు కళాకృతుల తయారీ కోసం రూ.32.15 లక్షల రుణం మంజూరైంది. ఈ గ్రూపునకు సంబంధించిన 10శాతం వాటా ధనాన్ని (రూ.3.22 లక్షలు) బ్యాంకులో కాకుండా.. ఫోన్‌పే ద్వారా ఒక అధికారి తన వ్యక్తిగత ఖాతాలో జమ చేయించుకున్నారు. భద్రాచలంలోని పాత ఎన్ఆర్‌సీ భవనంలో యూనిట్ ప్రారంభానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం ఐటీడీఏ అధికారులు ఈ యూనిట్ ఖాతాలో రెండు విడతల్లో రూ.5.50లక్షలు జమ చేశారు. అందులో నుంచి భవన మరమ్మతులు, సున్నం కోసమని రూ.4.50లక్షలు వాడేసుకున్నారు. ఆ కాంట్రాక్టును కూడా.. సదరు అధికారి తన దగ్గరి బంధువుకే సమర్పించేసుకున్నారు. రూ.1.50లక్షలతో కొంత సామగ్రి తీసుకొచ్చి ఆ భవనంలో ఉంచారు. ఈ యూనిట్‌కు రావాల్సిన సబ్సిడీ రూ.19.29 లక్షలు. అయితే కేవలం రూ.6 లక్షలే లెక్క చూపిస్తున్నారు. మిగతా రూ.13.29లక్షల సబ్సిడీ ఎవరి ఖాతాలోకి వెళ్లిందనేది చర్చనీయాంశంగా మారింది. బ్యాంకుతో సంబంధం లేకుండా సబ్సిడీ నిధులను వాడటం నిబంధనలకు విరుద్ధం. శాఖ అంతర్గత ఆడిట్‌లో ఈ విషయం వెలుగులోకి వచ్చినా పై అధికారుల దృష్టికి వెళ్లకుండా ఐటీడీఏ స్థాయిలోనే 'మేనేజ్' చేశారనే ప్రచారం జరుగుతోంది. ఇందులో ఎస్‌వోగా విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి కీలక పాత్ర పోషించినట్టు సమాచారం. ప్రస్తుతం ఆ కళాకృతుల తయారీ కేంద్రం కళతప్పింది.



ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొడిశాల జేఎల్ గ్రూపు చెక్‌పై ఏటూరునాగారం ఐటీడీఏ పీవో సంతకం

మూడో ఉదాహరణ..

మహబూబాబాద్ జిల్లా గార్లలో శ్రీసారలమ్మ జేఎల్ గ్రూపునకు సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రానికి రూ.25లక్షల రుణం మంజూరైంది. గార్లలోని ఎస్‌బీఐలో ఖాతా తెరిచి తమ వాటాధనం రూ.2.50 లక్షలు జమచేశారు. ఇక్కడ బ్యాంకు లోన్ రూ.7.50 లక్షలతో సంబంధం లేకుండానే డీఆర్‌డీఏలో పని చేసే ఓ అధికారి ఐటీడీఏ అధికారులతో కలిసి యూనిట్ ప్రారంభిస్తున్నామని చెప్పి, రూ.5లక్షల సబ్సిడీని బ్యాంకు ఖాతాలో జమ చేయించారు. ఇందులో నుంచి రూ.3లక్షలు పి.శ్రీనివాస్ అనే వ్యక్తి ఖాతాకు బదిలీ అయ్యాయి. మిగతా రూ.2లక్షలు జేఎల్ గ్రూపు డ్రా చేసుకున్నట్టుగా బ్యాంకు రికార్డులున్నాయి. ఈ పథకం కింద ఖాతా తెరిచిన తరువాత యూనిట్‌కు అవసరమైన సామగ్రి కొనుగోలు చేసిన కంపెనీకే పేమెంట్లు చేయాలి. వ్యక్తిగతంగా వాడుకోవడానికి వీలులేదు. అయితే పి.శ్రీనివాస్ ఎవరు.. ఆయనకు ఎందుకు జమ చేశారనేది చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసమని రూ.3.80లక్షలు ఎన్‌పీడీసీఎల్‌కు డీడీ రూపంలో చెల్లించారు. బ్రిక్స్ యూనిట్ కోసం ప్రత్యేకంగా ఇంత పెద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఎందుకనేది సమాధానం లేని ప్రశ్న. బయ్యారంలో కూడా సిమెంట్ ఇటుకల యూనిట్‌లో ఇలాంటి పరిస్థితే నెలకొంది. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో అశ్వారావుపేట, దమ్మపేటలో కొండరెడ్లకు మంజూరైన యూనిట్లు, భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల్లోని కోయలకు మంజూరైన యూనిట్లలో సబ్సిడీ వారికి తెలియకుండా గిరిజన సంక్షేమశాఖ అధికారులు స్వాహా చేసినట్టు సమాచారం. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొడిశల, లింగాల, ములుగు మండలం జంగాలపల్లి, కొత్తగూడ మండలం దొరవారి వేంపల్లి, పొగులపల్లి గ్రామాల్లోని జేఎల్ గ్రూపులకు మంజూరైన నిధులూ దారి తప్పినట్టు తెలుస్తోంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా మూడేళ్లలో రూ.40కోట్లకు పైగా సబ్సిడీ నిధులు ఐటీడీఏ, గిరిజన సంక్షేమశాఖ అధికారులు పక్కదారి పట్టించారని సమాచారం.

పీవోలకు చెక్ పవర్!

ప్రభుత్వ పథకాల కోసం ఏర్పాటు చేసుకునే లబ్ధిదారుల గ్రూపులో అధ్యక్ష, కార్యదర్శులకు చెక్‌పవర్ ఉంటుంది. ఆ ఇద్దరి పేరిటే బ్యాంకులో ఖాతా తెరుస్తారు. అయితే ఈ పథకంలో మాత్రం ఐటీడీఏ పీవోలు కూడా తమ పవర్ చూపిస్తున్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ పీవో.. లబ్ధిదారులతో పాటు తనకు కూడా చెక్ పవర్ ఇవ్వాలని బ్యాంకులకు లేఖలు రాయడమే కాకుండా, చెక్కులపై సంతకాలు చేసేస్తున్నారు. దీంతో ఇతర ఐటీడీఏ పీవోలకు కూడా ఆశ పుట్టి జేఎల్ గ్రూపుల్లో తమకు కూడా జాయింట్ చెక్ పవర్ ఇవ్వాలని బ్యాంకులకు లేఖలు వ్రాసి సాధించుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రూ.2.50లక్షలు తీసుకున్నరు



మేం పెట్టిన దాల్ మిల్ నాలుగేళ్లుగా మూత పడింది. బ్యాంకు నుంచి లోన్ ఇవ్వలేదు. సబ్సిడీ కూడా రాలేదు. మిషన్లు ఐటీడీఏ వాళ్లే ఇచ్చిండ్రు. మూడు రోజులు ట్రయల్ నడిపినం. ముడిసరుకు లేకపోవటంతో బంద్ జేసినం. మా వాటా కింద బ్యాంకుల జమ చేసిన రూ.5 లక్షల నుంచి కాంట్రాక్టర్ రంజిత్‌కు రూ.2.50 లక్షలు ఇచ్చినం. ఐటీడీఏ ఏపీవోతోపాటు మరో ఇద్దరు అధికారులు కాంట్రాక్టర్‌కు ఆ పైసలు ఇవ్వాలని చెప్పారు. మిల్ నడిపే రూమ్‌ను ఏదో రిపేర్ చేస్తామని తీసుకున్నారు. మళ్లీ ఇస్తామని చెప్పి నాలుగేళ్లవుతున్నా మా డబ్బులు ఇవ్వలేదు. సబ్సిడీ రావటం లేదు. దాల్ మిల్ నడవటం లేదు. మేం అన్ని రకాలుగా నష్టపోయాం.

- భూపతి శ్యామల,
కొత్తగూడ, జేఎల్ గ్రూపు అధ్యక్షురాలు

చక్రం తిప్పింది ఆయనే!

గిరిజన సంక్షేమశాఖ ప్రధాన కార్యాలయంలోని ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగే ఈ మొత్తం దందాలో కీలక పాత్ర పోషించారని సమాచారం. ఆ 'లక్ష్మీ'పుత్రుడు తనకు తానే రాష్ట్రంలో ఈ మిషన్ మేనేజర్‌గా చెప్పుకొంటూ సబ్సిడీ నిధులను అవినీతి అధికారులకు 'ప్రసాదం'లా పంచారనే చర్చ గిరిజన శాఖలో జరుగుతోంది. శాఖలోని ప్రధాన అధికారుల నుంచి ఐటీడీఏలోని కింది స్థాయి అధికారి వరకూ అందరినీ ఆయన వాటాలతో మేనేజ్ చేస్తున్నట్టు సమాచారం. గత ప్రభుత్వ హయంలో గిరిజనశాఖ మంత్రి సమీప బంధువు కూడా ఒకరు ఈ సబ్సిడీ స్వాహాపర్వంలో కీలకంగా ఉన్నట్లుగా సమాచారం. ఈ అక్రమార్కుల భరతం పట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా విచారణ జరిపించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్డీ
హరికృష్ణ సస్పెన్షన్ ఉత్తర్వులు కొట్టివేత

- సస్పెన్షన్‌పై హైకోర్టుకు వెళ్లిన మాజీ ఓఎస్డీ
- కాంపిటెంట్ అథారిటీ జారీ చేయలేదంటూ సస్పెన్షన్ ఉత్తర్వుల కొట్టివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): సస్పెన్షన్‌కు గురైన హకీంపేట స్పోర్ట్స్ పాఠశాల మాజీ ఓఎస్డీ టి.హరికృష్ణకు హైకోర్టులో ఊరట లభించింది. కాంపిటెంట్ అథారిటీ మాత్రమే జారీ చేయాలంటూ ఆయన సస్పెన్షన్ ఉత్తర్వులను ధర్మాసనం కొట్టివేసింది. హరికృష్ణపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయనను విధుల్లోంచి తొలగిస్తూ అప్పటి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వీసీ అండ్ ఎండీ ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాంటి ఫిర్యాదు, విచారణ లేకుండా సస్పెండ్ చేయడం చెల్లదని, ఆధారాలు లేకపోయినా అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోని యువజన వ్యవహారాలు, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారని, ఈ ఉత్తర్వులు చెల్లవని హరికృష్ణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ పశు సంవర్థక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా నియమితులయ్యారని, 2020లో హకీంపేట స్పోర్ట్స్ పాఠశాలకు ఓఎస్డీగా డిప్యూటేషన్‌పై వెళ్లారని ఆయన తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు, కారణాలు లేకుండా, అధికార పరిధికి విరుద్ధంగా కేవలం ఆరోపణలు వచ్చాయని పేర్కొంటూ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు తెలిపారు. పిటిషనర్ డిప్యూటేషన్‌పై క్రీడా శాఖకు వెళ్లారని, సరైన కారణాలు, విషయ తీవ్రత ఉన్నా కాంపిటెంట్ అథారిటీ మాత్రమే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయగలరని వ్యాఖ్యానించింది. ఈ కేసులో పశు సంవర్థక శాఖ ముఖ్య కార్యదర్శి అపాయింటింగ్ అథారిటీ అని.. ఇప్పటి వరకు ఎలాంటి చార్జి మెమో జారీ చేయలేదని గుర్తు చేసింది. రాష్ట్ర పశుసంవర్థక శాఖ సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా ఉన్నందున సదరు సస్పెన్షన్ ఉత్తర్వులను కొట్టి వేస్తున్నట్లు తుది తీర్పు జారీ చేసింది.

కుట్ర చేసి, ఇరికించి సస్పెండ్ చేశారు

- కవిత, శ్రీనివాస్ గౌడ్ స్వార్థానికి నన్ను బలి చేశారు
- మాజీ సీఎం పేషీలోని భూపాల్‌రెడ్డికి మసాజ్ చేసే వ్యక్తి కుమారుడికి సీటు ఇవ్వలేదని నాపై కుట్ర
- హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్డీ హరికృష్ణ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలోని పెద్దల ఒత్తిళ్లకు తలొగ్గలేదన్న కారణంగానే తనను కుట్రపూరితంగా ఇరికించి.. సస్పెండ్ చేశారని హకీంపేట క్రీడా పాఠశాల మాజీ ఓఎస్డీ హరికృష్ణ తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణల్లో నిజానిజాలను తెలుసుకోకుండా అహంకారంతో ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారని, పైవారి మన్ననల కోసం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తనను బలి చేశారని ఆరోపించారు. గత ఏడాది హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగిన ఒక ఘటనకు సంబంధించి తనపై నమోదైన కేసు విషయంలో ప్రభుత్వం విధించిన సస్పెన్షన్‌ను హైకోర్టు కొట్టివేస్తూ తీర్పు ఇచ్చిందని పేర్కొంటూ సోమవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. సీట్ల కేటాయింపు విషయంలో గతంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా ఉన్న ఆంజనేయగౌడ్, ఆయన పీఏ (రిటైర్డ్) నర్సయ్య, శాట్స్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి తనను ఒత్తిడికి గురి చేశారని, అప్పటి సీఎం కేసీఆర్ పేషీలోని భూపాల్‌రెడ్డికి రోజూ మసాజ్ చేసే వ్యక్తి కుమారుడికి సీటు ఇవ్వలేదన్న కారణంగా అందరూ కలిసి తనను బలి పశువును చేశారని తెలిపారు. తనను సస్పెండ్ చేసిన రోజే ఆ స్థానంలో వెలమ సామాజిక వర్గానికి చెందిన ఒక కాంట్రాక్ట్ ఉద్యోగిని నియమించారని, నిజానికి అది రాష్ట్రస్థాయి పోస్టు అని, దానిలో కాంట్రాక్ట్ ఉద్యోగిని నియమించకూడదన్న నిబంధనలు ఉన్నాయని వివరించారు. అయినా వాటిని పట్టించుకోలేదని పేర్కొన్నారు. విచారణ సమయంలో అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ, శాట్స్ మేనేజర్‌లకు అడ్మినిస్ట్రేటివ్ స్వేచ్ఛను ఇచ్చి ఉంటే వారు సమగ్రమైన విచారణ జరిపే వారని, తద్వారా తనకు న్యాయం జరిగేదని తెలిపారు. గత ప్రభుత్వంలో పైవాళ్లు ఏది చెబితే దానినే వేదం అన్నట్టుగా వ్యవహరించేవారని ఆరోపించారు. తనపై ఆరోపణ వచ్చిన రోజు ఉదయం 9 గంటలకే ప్రెస్‌మీట్ పెట్టి మరీ తనను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎవరిపైన అయినా ఫిర్యాదు కానీ అనుమానం కానీ వస్తే ముందు చర్యలు తీసుకుని, ఆ తరువాత విచారణ చేస్తామని గత ప్రభుత్వం చెప్పిందని, అదే సరైన విధానమైతే.. ఇప్పుడు ఎవరైనా తప్పులు చేసినట్టు ప్రభుత్వం దృష్టికి వస్తే ముందుగా చర్యలు తీసుకుని, ఆ తర్వాత విచారణ చేయించాలని సీఎం రేవంత్‌ను కోరారు. తన కుటుంబ గౌరవ మర్యాదలను నాశనం చేసిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

కాళేశ్వరం ఒప్పందాలు బయటపెట్టాలన్న పిటిషనర్‌కు హైకోర్టు అక్షింతలు

- చట్టం, ప్రజా ప్రయోజన వ్యాజ్యం రూల్స్ చదువుకొని రావాలని చురకలు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఎన్ని ఒప్పందాలు జరిగాయో వాటన్నిటినీ బయటపెట్టడంతోపాటు పూర్తి వివరాలను కోర్టు ఎదుట ఉంచాలంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన పిటిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అసలు మీకు పిల్ రూల్స్ తెలుసా!? అని మండిపడింది. గత ఏడాది నవంబర్ 16న సికింద్రాబాద్‌కు చెందిన మధుగంటి విశ్వనాథ్‌రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది నందిత గుహ వాదనలు వినిపించడానికి సిద్ధమవగా ధర్మాసనం జోక్యం చేసుకుంది. "పిటిషనర్‌ను సీనియర్ న్యాయవాది అని పేర్కొన్నారు. హైకోర్టు గుర్తించకుండా సీనియర్ న్యాయవాది అని ఎలా సంబోధిస్తారు? చట్టం, ప్రొసీజర్ తెలియకుండానే ఇక్కడికి వచ్చారా? ఇలాంటి పిటిషన్లు ఎందుకు వేస్తారో తెలుసు. ఆ తర్వాత ఎక్కడెక్కడ చర్చలు జరుపుతారో తెలుసు. హైకోర్టు లైబ్రరీలో కూర్చొని పిల్ రూల్స్, చట్టం చదువుకోండి. ఆ తర్వాత ఈ అంశాలపై పిల్ వేయవచ్చా? లేదా? అనేది మీకే అర్థమవుతుంది. పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ అంటే అంత ఆషామాషీ వ్యవహారం కాదు" అంటూ తలంటింది. పిటిషన్లో మార్పులు చేసి రావాలంటూ తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

గ్రామసభ కోరం రూల్స్ సవరణపై పిటిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): గ్రామసభ నిర్వహణకు ఉండాల్సిన 'కోరం' నిబంధనలు సవరిస్తూ జారీ చేసిన జీవో 54 చెల్లదని పేర్కొంటూ ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. లంబాడా హక్కుల పోరాట సమితి నాయకుడు దేవానాయక్ దీనిని దాఖలు చేశారు. గ్రామసభ నిర్వహణకు మూడో వంతు హాజరైతేనే కోరం ఉన్నట్లని, అందులో సగం ఎస్టీలు ఉండాలనే నిబంధనలను సవరించారని, ఇది పెసా చట్టంతోపాటు గిరిజన ప్రాంతాల్లోని ప్రజల హక్కులకు విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

బీఆర్‌ఎస్ సెక్యులర్ పార్టీ..
బీజేపీతో పొత్తు పెట్టుకోదు: బాల్క సుమన్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ సెక్యులర్ పార్టీ అని, తమ పార్టీ అధినేత కేసీఆర్ సెక్యులర్ నాయకుడని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. తమ పార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తేలేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీతో పొత్తు పెట్టుకుంటామని తాము ఎక్కడా చెప్పలేదని, ఎవరినీ అడగలేదన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఇతర నాయకులు బీఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తేలేదనడం తగదని చెప్పారు. ఈ విషయంలో బీజేపీ నాయకులు మీడియాకు లీక్ లిస్తున్నారని, పత్రికల్లో రాయిస్తున్నారని అన్నారు. 15 రోజుల్లో నలుగురు గురుకుల విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నారని, దీన్ని పట్టించుకోకుండా రాష్ట్రంలో సమస్యలే లేనట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని, కాంగ్రెస్ హైకమాండ్‌కు డబ్బు సంచులు మోస్తున్నారని ఆరోపించారు.

వైటీపీపీ వద్ద ప్రజాభిప్రాయ సేకరణ నేడు

నల్లగొండ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో తెలంగాణ సర్కారు నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (వైటీపీపీ) వద్ద మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. ఇందులో ప్రజల నుంచి సానుకూలత వస్తేనే ప్లాంట్‌కు కేంద్ర పర్యావరణ శాఖ అన్ని అనుమతులు జారీ చేస్తుందని, అప్పుడే ప్లాంట్ నుంచి అధికారికంగా విద్యుదుత్పత్తికి మార్గం సుగమమవుతుందని జెన్‌కో అధికారులు తెలిపారు. ప్లాంట్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఇళ్లు కోల్పోయిన గిరిజనులకు వెంటనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, కొంతమందికి పరిహారాలు అందలేదని, వాటన్నింటినిపై తేల్చాలని నిలదీసేందుకు భూ నిర్వాసితులు సిద్ధమవుతున్నారు.

825 శాతం పెరిగిన ఆక్సిజన్ బెడ్స్

- దేశవ్యాప్తంగా సర్కారు ఆస్పత్రుల్లో ప్రస్తుతం 5.15 లక్షల బెడ్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): దేశంలో గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ బెడ్ల సంఖ్య 825 శాతం పెరిగినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 5,15,345 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు తెలిపింది. అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ పడకల వివరాలను కేంద్రం తాజాగా విడుదల చేసింది. ఈ పడకలన్నీ ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. 2020 ఏప్రిల్ నాటికి మన దేశంలో కేవలం 62,458 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం దేశంలో అత్యధికంగా 1,32,314 ఆక్సిజన్ బెడ్స్ మహారాష్ట్రలో ఉన్నాయి. నాలుగేళ్ల క్రితం ఆ రాష్ట్రంలో 11,254 ఆక్సిజన్ బెడ్స్ ఉండేవి. 61,074 ఆక్సిజన్ బెడ్స్‌తో తమిళనాడు రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో ఉత్తరప్రదేశ్(42,221), గుజరాత్(40,708), పశ్చిమబెంగాల్(28,267), కర్ణాటక(27,707) రాజస్థాన్(20,116) నిలిచాయి. తెలంగాణలో 2020ఏప్రిల్ నాటికి సర్కారీ దవాఖానాల్లో 181 ఆక్సిజన్ పడకలుండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 13,664కు పెరిగినట్లు కేంద్రం పేర్కొంది. కాగా, దేశవ్యాప్తంగా ఉన్న ఆక్సిజన్ పడకల్లో 25.86 శాతం దక్షిణాది రాష్ట్రాల్లోనే ఉన్నాయి. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో 1,33,289 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు కేంద్రం పేర్కొంది.

టీఎస్ పీఈసెట్ షెడ్యూల్ విడుదల

టీఎస్-పీఈసెట్- 2024 షెడ్యూల్‌ను శాత వాహన విశ్వవిద్యాలయం కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ సోమవారం విడుదల చేశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ, డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు గాను మార్చి 14 నుంచి మే 15 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆలస్యరుసుంతో మే 31 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

ఖమ్మంలో చట్టవిరుద్ధంగా పోలీసుల ప్రవర్తన

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శి

ఖమ్మం, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా పోలీసులు గ్రామాల్లో చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజలను భయోత్పాతానికి గురి చేస్తున్నారని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య ఆరోపించారు. తమ పార్టీ కార్యదర్శి అశోక్, కమిటీ సభ్యుడు గోపన్న, సభ్యులు ఎస్‌కే మదార్, కే సురేష్‌ను ఫిబ్రవరి 14న అదుపులోకి తీసుకున్న పోలీసులు అక్రమంగా నిర్బంధించి ఫిబ్రవరి 16న మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారని, వీరితోపాటు మరో 24 మందిపై సెక్షన్124-బి కింద కుట్ర కేసులు పెట్టారని విమర్శించారు. సీఎం జోక్యం చేసుకుని పోలీసు శాఖపై సమీక్ష చేయాలని కోరారు.

త్రిశక్తి క్షేత్రంలో సహస్ర లింగార్చన

వలిగొండ, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలోని హరిహర త్రిశక్తిక్షేత్రంలో ఏకాదశ తమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సహస్ర లింగార్చనను అర్చకులు ఘనంగా నిర్వహించారు. 121 మంది బ్రాహ్మణులు 11సార్లు రుద్ర పారాయణం చేసి, ఆ మహాదేవుడిని వేడుకున్నారు. కళాకారులు ప్రదర్శించిన పేరిణి నృత్యం పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బిన్నూరి గోపాలకృష్ణ, డాక్టర్ సాగి కమలాకశర్మ, మనోహరి, అనురాధ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఆలేరు రూరల్, ఫిబ్రవరి 19: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం ఆలేరులో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేదికను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉద్యోగులకు పే స్కేల్, హెల్త్ కార్డు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయనకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు మద్దెల తిరుపతి, బండ శ్రీనివాస్‌లు ఉన్నారు.

'వక్ఫ్' భూములను పరిరక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వక్ఫ్‌బోర్డు వేదిక జిల్లా కన్వీనర్ ఇక్బాల్

చౌటుప్పల్ టౌన్, ఫిబ్రవరి 19: చౌటుప్పల్ పట్టణంలోని సర్వే నంబరు 356 లోని వక్ఫ్ బోర్డు భూమిని పరిరక్షించాలని వక్ఫ్ బోర్డు భూ ముల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఎంఏ.ఇక్బాల్ డిమాండ్ చేశారు. స్థానిక ఏమ్మార్ షాదీఖానలో సోమవారం వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎ ఇక్బాల్ మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మునిసిపల్ కౌన్సిలర్ ఎండి.బాబాషరీఫ్, వివిధ పార్టీల నాయకులు ఎండి.హన్నూబాయి, బండా రు నర్సింహ, ఎండి.పాషా, ఎండి. ఖలీల్, రహమాన్, లతీఫ్, గౌస్ పాల్గొన్నారు.

గ్రామకంఠం భూముల అన్యాక్రాంతం పై చర్యలు తీసుకోవాలి

సంస్థాన్‌నారాయణపురం: మండల కేంద్రంలో అన్యాక్రాంతమవుతున్న గ్రామ కంఠం భూములపైన సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టరేట్‌లో అఖిలపక్ష నాయకులు రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. గ్రామ కంఠం భూములను ఆక్రమించుకుని కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు సురపల్లి శివాజీ, చిలువేరు అంజయ్య, చిలివేరు బిక్షం, వలిగొండ యాదయ్య, ఉప్పరగొని నాగేష్, వెంకటేష్, శంకర్, రాముడు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ జడ్పీటీసీ మునిసిపల్ చైర్మన్ రాజు

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 19: శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జడ్పీటీసీ వీరమల్ల భానుమతి అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో శ్రీరామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు, జాతర ఉత్సవాల సందర్భంగా సోమవారం రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించారు.దేవాలయ కమిటీ చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, ఎంపిటిసి ఈసం యాదయ్య, నాయకులు ముద్దంగుల నరసింహ, ఏపూరి సతీష్,నోముల మాధవరెడ్డి,షేక్ షబ్బీర్, సుక్క స్వామి, బోయ నరసింహ, చంద్రారెడ్డి, గాదరి శంకరయ్య, ఎల్లంకి చంద్రయ్యగౌడ్, సతీష్, రాజు పాల్గొన్నారు.

గుండాల: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరిగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఈరసరపు యాదగిరి గౌడ్ సహకారంతో నిర్వహిస్తున్న క్రీడలు సోమవారంతో ముగిశాయి. కార్యక్రమంలో ఎస్ఐ యాకన్న, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం ఎంపీటీసీ నరేశ్, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు రవికుమార్, భాస్కర్, వెంకన్న పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి



నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో షోరూంను ప్రారంభిస్తున్న భాస్కర్‌మూర్తి

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 19: వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని సోనోవిజన్ ఎండీ పొట్లూరి భాస్కర్‌మూర్తి అన్నారు. పట్టణంలోని సాగర్‌రోడ్‌లో సోనోవిజన్ షోరూంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహానగరాలతో పోటీ పడుతున్న మిర్యాలగూడ పట్టణంలో సోనోవిజన్ షోరూం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. నాణ్యతతో కూడి, విద్యుత్ ఆదా చేయడంతో పాటు పర్యావరణానికి హాని తలపెట్టని గృహోపకరణాలు అందుబాటులో ఉంచడం గొప్ప విషయమన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ధరల్లో విక్రయాలు సాగించాలని, కస్టమర్ల సర్వీస్‌కు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ ఉత్పత్తి సంస్థల మేనేజర్లు, షోరూం నిర్వాహకులు పాల్గొన్నారు.

శివాజీ జీవితం స్ఫూర్తిదాయకం



మోత్కూరులో శివాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మత్స్యగిరి, తదితరులు

మోత్కూరు/అడ్డగూడూరు/ చౌటుప్పల్ టౌన్/యాదగిరిగుట్ట రూరల్/ ఆత్మకూరు(ఎం)/ భూదాన్‌పోచంపల్లి/ రాజాపేట, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పలువురు అన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా శివాజీ జయంతిని నిర్వహించారు. మోత్కూరు గ్రంథాలయంలో శివాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా చైతన్య సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కోమటి మత్స్యగిరి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడని కొనియాడారు. వచ్చే జయంతి నాటికి మోత్కూరులో శివాజీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బోడ బాబూరావు, జనార్ధన్, అన్నందాసు మత్స్యగిరి, అనిల్, బాబుచారి, నాగరాజు, గౌస్, శ్రీను, ఉమేష్ పాల్గొన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద దాతలు తుప్పతి మధు, మల్లికార్జున బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

● చౌటుప్పల్ పట్టణంలోని జడ్పీ హైస్కూల్‌లో శివాజీ సేన ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 360మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. చే యూత ఫౌండేషన్ చైర్మన్ ఆలె చిరంజీవి, ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్‌రెడ్డి, శివాజీసేన అధ్యక్షుడు ఎ.శివ పాల్గొన్నారు.

● యాదగిరిగుట్టలో ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కర్రె ప్రవీన్, రాఘవుల సాయికిరణ్, హరీష్, గీస ఆనంద్‌బాబు, బుచ్చిబాబు, సూదగాని శివ, శ్రీశైలం, శ్యామ్, శరత్‌రెడ్డి, ధార కిట్టు, గణేష్ ఉపేందర్‌రెడ్డి భాను, శివ, ప్రవీణ్ పాల్గొన్నారు.

● ఆత్మకూరు(ఎం)లో శివాజీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరక్టర్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జె.నగేష్, యూత్ అధ్యక్ష కార్యదర్శులు కె.మల్లేశం, ఎం.నరేష్ పాల్గొన్నారు.

● గుండాల మండల ఛత్రపతి సేన కమిటీ ఆధ్వర్యంలో బండకొత్తపల్లి నుంచి గుండాల మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వివాకర్ రెడ్డి, రమేశ్, విజయ్ రెడ్డి, నవీన్, మధు, సాయి, ప్రసాద్ పాల్గొన్నారు.

● భూదాన్‌పోచంపల్లిలో బీజేపీ, శివసేన, వీహెచ్‌పీ, పద్మశాలి యువజన సంఘం, శివాజీ యూత్ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ చేనేత సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎన్నం శివకుమార్, నాయకులు గంజి బస్వలింగం, కడవేరు చంద్రమౌళి, సీత లక్ష్మణ్, భారత బాలకిషన్, మెరుగు యతినందం, డి సాయేష్‌కుమార్, ఏలె శ్రీనివాస్, తండ రమేష్‌గౌడ్, ఆడెపు అరవింద్, చిక్క వెంకటేష్, చిక్క నర్సింహ, భారత రాజు పాల్గొన్నారు.

● రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు. బేగంపేట గ్రామంలోని శివాలయ ధ్వజస్తంభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నరేష్ రెడ్డి, మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో ర్యాలీ నిర్వహిస్తున్న భజరంగ్‌దళ్ సభ్యులు



ఆత్మకూరు(ఎం)లో కేక్ కట్‌చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సభ్యులు

నియోజకవర్గ సమస్యల పరిష్కారమే ధ్యేయం

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి రూరల్, ఫిబ్రవరి 19: నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల కోసం క్యాంప్ కార్యాలయంలో తమ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండారని అదే విధంగా తానుకూడా వారంలో రెండు రోజుల పాటు క్యాంప్ కార్యాలయంలో ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి సత్వరంగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పట్టణంలోని ప్రగతి నగర్‌లో గుర్రాల లక్ష్మమ్మ, లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, పట్టణ ఇన్స్‌పెక్టర్ సురేష్, ఎస్ఐలు సంతోష్‌కుమార్, నాగరాజు, ఎంపీపీ నరాల నిర్మల, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, తంగెళ్ల పల్లి రవికుమార్, బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కుక్కదువ్వ సోమయ్య, ఎలిమినేటి కృష్ణారెడ్డి, కూర వెంకటేష్, గుర్రాల శ్రీనివాస్, దొనకొండ వనిత, రాములు, కొత్త నర్సింహ స్వామి, మచ్చ నర్సింహ, బెండ శ్రీకాంత్ ఉన్నారు.

వైభవంగా మార్కండేశ్వరస్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 19 : పట్టణంలోని మార్కండేశ్వరస్వామి ఆలయ 47వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో రథాంగ హోమం, దిష్టికుంభం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఊరేగింపులో తాళమేళ మృదంగ వాయిద్యాలతో భక్తిరస విన్యాసాలతో కోలాట, నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి. భద్రావతీభావనారుషి ఉత్సవమూర్తులు అధిష్టించిన రథాన్ని ఊరేగించారు. ఈ ఉత్సవాల్లో అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ సీత దామోదర్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ ఉత్సవంలో మునిసిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ-శ్రీనివాస్, చేనేత జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, టైఅండ్‌డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు శ్రేష్ఠి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, దేవాలయంచైర్మన్ బడుగు చండికేశ్వర్, ఉపాధ్యక్షుడు బోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి మంగళపల్లి రాజారమేష్, ధర్మకర్తలు కర్నాటి భార్గవి పాల్గొన్నారు. కాగా పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో విద్యార్థుల ప్రదర్శనలు భక్తులను అలరించాయి. ప్రథమ బహుమతిని శ్రీ సరస్వతి విద్యామందిర్ హైస్కూల్, ద్వితీయ బహుమతిని శాంతినికేతన్ హైస్కూల్, తృతీయ బహుమతి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు గెలుచుకున్నారు.

అవినీతి, అశాంతి లేని సమాజంకోసం పాటుపడాలి

ఆలేరు రూరల్, ఫిబ్రవరి 19: అవినీతి, అశాంతి లేని సమాజ నిర్మాణం కోసం రేపటి నవభారత నిర్మాతలైన విద్యార్థులు కృషి చేయాలని ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి డాక్టర్ సూర సుమలత అన్నారు. సోమవారం ఆలేరులో జరిగిన రామకృష్ణ విద్యాలయ వార్షికోత్సవ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ రవీందర్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. బిడ్డలను ప్రయోజకులను చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. ఇంట్లో సమాజంలో మంచి వాతావరణం కల్పించగలిగితే పిల్లలు ప్రయోజకులుగా మారుతారన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా విద్యాసేవలను అందిస్తున్న బండి రాజుల శంకర్ కృషి కొనియాడదగినదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ శంకరయ్య, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, రమేష్, సిద్దులు, భీమేష్, జయమ్మ, వాణిశ్రీ, పరమేశ్వరీ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం...

భువనగిరి అర్బన్ : జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది, కార్మికులు మార్చి 6నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డీఇమ్రాన్ తెలిపారు. ఈమేరకు కలెక్టరేట్‌లో కార్మికుల ఆధ్వర్యంలో ప్రజావాణిలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. జీవో 60 ద్వారా వేతనాలు ఇవ్వాలని కోశారు.

సంస్థాన్‌నారాయణపురం: బడుగుబలహీన వర్గాల బలోపేతమే లక్ష్యంగా నేడు అసెంబ్లీలో బీసీల కులగణ అంశాన్ని ప్రవేశపెట్టి ఆమోదించడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కులగణనతో బీసీలకు సముచిత స్థానం దక్కనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

మోత్కూరు : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అన్ని పార్టీల అధిష్టాన వర్గాలు భువనగిరి ఎంపీ టికెట్ గౌడ సామాజిక వర్గం నాయకులకే ఇవ్వాలని గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్‌గౌడ్ కోరారు. మోత్కూరులో నిర్వహించిన గీత కార్మిక నాయకులు, గౌడ ఉద్యోగులు, మేధావుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.

రాజాపేట: యాదాద్రి మేడారంలో ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సమ్మక్క సారలమ్మ దేవాలయం వద్ద సీఐ వేణుగోపాల్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం బందోబస్తును పర్యవేక్షించారు.

చౌటుప్పల్ టౌన్ : ఆరోగ్యవంతమైన జీవనానికి యోగా ఎంత గానో దోహదం చేస్తుందని చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో రూ.40లక్షలు దాతల విరాళాలతో సోమనాథ క్షేత్ర యోగాలయ నూతన భవనాన్ని సోమవారం మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు.

వలిగొండ: మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించి పలువురిని అబ్బురపరిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనీఫ్అహ్మద్, ఉపాధ్యాయులు మహేశ్వర్, శ్రీనివాసులు, స్వప్న, కృష్ణయ్య, గీతారెడ్డి, సంతోష పాల్గొన్నారు.

వలిగొండ: మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన ఎడవెల్లి సౌజన్య ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ఎంబీఏ పూర్తి చేసిన అనంతరం బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఇంపాక్ట్ ఆఫ్ హ్యూమెన్ రిసోర్స్ ప్రాక్టిసెస్ ఆన్ ఎంప్లాయిస్ జాబ్ సాటిస్ఫాక్షన్ ఇన్ సెలక్ట్ ఫార్మాటికల్ కంపెనీ ఇన్ హైదరాబాద్, తెలంగాణ స్టేట్ అనే అంశంపై ప్రొఫెసర్ జహంగీర్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసుకున్నందుకు గాను డాక్టరేట్ పట్టాను పొందారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి ప్రముఖ వ్యాపార వేత్త తొర్ర విష్ణు రూ.ఐదు వేల విలువైన పుస్తకాలను అందజేశారు. త్వరలోనే పదవతరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేయనున్నట్లు విష్ణు తెలిపారు.

బొమ్మలరామారం: కుషాయిగూడ ప్రాంతానికి చెందిన హరిశంకర్‌రెడ్డి తన భార్య చనిపోవడంతో రెండు నెలల క్రితం ఉపాధి నిమిత్తం కుషాయిగూడ నుంచి బొమ్మలరామారం గ్రామానికి తన ముగ్గురు పిల్లలతో ఉపాధి నిమిత్తం వచ్చి ఒక ఇంటిని అద్దెకు తీసుకుని పిల్లలను విడిచిపెట్టి వెళ్లిపోయాడు. స్థానికులు ఆ పిల్లలను బాలల సంరక్షణ కేంద్రాలకు తరలించారు.. కార్యక్రమంలో మండల ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, శిశు సంక్షేమ శాఖ హరిబాబు, నందిని ఉన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ ఏసీపీగా పటోళ్ల మధుసూదన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీగా పనిచేసిన మధుసూదన్‌రెడ్డి బదిలీపై చౌటుప్పల్‌కు వచ్చారు.

భువనగిరి రూరల్: స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ కోరారు. మండల పరిధిలోని బస్వాపురంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పంతంగి జడ్పీ పాఠశాల 1987-88ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు

చౌటుప్పల్ రూరల్, ఫిబ్రవరి 19: మండలంలోని పంతంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987-88 ఎస్ఎస్‌సీ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

మైనార్టీ యువతకు ఉద్యోగావకాశాలు

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 19: మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీఎస్‌ఎంఎఫ్‌సీ) ద్వారా మైనార్టీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు మైనార్టీ సంక్షేమ ఇన్‌చార్జీ అధికారి పి. యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ (ముస్లీం, బుద్దీస్ట్, జైన్, పార్శీ, సిఖ్)గా ఆధార్ కార్డు కలిగి 18-35 సంవత్సరాల లోపు ఉండి పట్టణ ప్రాంతంలో రూ. 2లక్షల ఆదాయం, గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులు రూ. 1.50లక్షలు ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉండాలని తెలిపారు. కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటీవ్ కోర్సుకు సంబంధించి ఇంటర్‌లో ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. 2023-24 సంవత్సరానికి గాను ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, సంబంధిత అర్హత పత్రాలతో కలెక్టరేట్‌లోని కార్యాలయంలో ఈ నెల 23న సాయంత్రం 4గంటల లోపు అందజేయాలని మరిన్ని వివరాల కోసం 9505640004 ఫోన్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

సీఎం ఓవర్సీస్ ఉపకార వేతన పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 19: విదేశాల్లో పీ.జీ, పీ.హెచ్.డీ ఉన్నత విద్యను అభ్యసించే మైనార్టీ (ముస్లీం, క్రిస్టియన్) విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి ఓవర్సీస్ ఉపకార వేతన పథకం అందజేయనున్నట్లు ఇన్‌చార్జి అధికారి పి.యాదయ్య తెలిపారు. 2023 ఆగస్టు 1నుంచి డిసెంబర్ 31వరకు విదేశీ విశ్వ విద్యాలయాల్లో ప్రవేశం పొంది కుటుంబ వార్షిక ఆదాయం రూ. 5లక్షల లోపు ఉన్న వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థులకు రూ. 20లక్షల ఉపకారం వేతనం అందుతుందని, ఈ వచ్చే నెల 20న సాయంత్రం 5గంటల వరకు అందజేయాలని, మరిన్ని వివరాలకు 9505640004 ఫోన్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

రేషన్ డీలర్లకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న రేషన్‌డీలర్లు

ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 19: రేషన్ డీలర్లు మృతిచెందితే బాధిత కుటుంబ సభ్యులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏలుగుల రాజయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలోని పారుపల్లి గ్రామ రేషన్ డీలర్ తవిటి మల్లారెడ్డి గుండె పోటుతో మృతిచెందాడు. రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.50వేలు సాయంగా అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యలగూడెం వెంకటేష్, ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్, ఆత్మకూరు, వలిగొండ, చౌటుప్పల్, నారాయణపేట, ఆలేరు మండలాల అధ్యక్షులు ఏలూరు వెంకటేశం, లింగస్వామి, భిక్షపతి, రోశయ్య, శివ, స్వామి, ఇస్తారి, యాదయ్య పాల్గొన్నారు.

ఆరెగూడెం రైతుకు ఉత్తమ కంది రైతు అవార్డు



ఉత్తమ కంది రైతు అవార్డు అందుకుంటున్న రైతు మహేందర్‌రెడ్డి

మోత్కూరు, ఫిబ్రవరి 19: మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన రైతు కొణతం మహేందర్‌రెడ్డికి ఉత్తమ కంది రైతు అవార్డు లభించింది. ఆయన మూడు ఎకరాల్లో ఐసీఏఆర్ మెట్ట పంటల పరిశోధన సంస్థ రూపొందించిన పీఆర్‌జీ 176 రకం కంది సాగు చేశాడు. చీడపీడలను తట్టుకుని ఎకరాకు ఐదు క్వింటాళ్ల చొప్పున 15 క్వింటాళ్ల దిగుబడి సాధించాడు. కృషి విజ్ఞాన కేంద్రం సోమవారం హైద్రాబాదులో నిర్వహించిన రైతు సదస్సులో మహేందర్‌రెడ్డికి ఉత్తమ కంది రైతుగా ప్రశంసా పత్రం అందజేసింది. కార్యక్రమంలో సీఆర్ఐడీఏ ఇన్‌చార్జి డైరెక్టర్‌గా డాక్టర్ ఎంఎస్.రావు, కేవీకే డాక్టర్ రమణ, సీఐసీఆర్ డైరెక్టర్ డాక్టర్ వైజీప్రసాద్, రంగారెడ్డి డీఏవో గీతారెడ్డి, డాక్టర్ వాణి పాల్గొన్నారు.

నాబార్డు సహకారంతో రైతులకు శిక్షణ

గుండాల, ఫిబ్రవరి 19: మండలంలోని సుద్దాల గ్రామంలో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాబార్డు ఆర్థిక సహకారంతో మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం భూసార పరీక్ష ఆవశ్యకతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భూసార పరీక్ష యంత్రాన్ని నేలతల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘానికి నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి ఉపేందర్ అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మధుబాబు, ప్రిన్సిపాల్ సైంటిస్టు విజయ్‌కుమార్, నేలతల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ రాములు, డైరెక్టర్లు వేణుగోపాల్‌రెడ్డి, రాజు, మల్లారెడ్డి, రేఖ, మమత, సీఈవో సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నమేడారంలో మద్యం టెండర్లపై విచారణ

రాజాపేట, ఫిబ్రవరి 19: రాజాపేట మండలం చిన్న మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన అక్రమ మద్యం టెండర్లపై సోమవారం ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక తహసీల్దార్ దామోదర్ విచారణ నిర్వహించారు. మద్యం టెండర్లపై నిర్వాహకులకు వివరాలు అడిగి జాతరలో మద్యం విక్రయానికి అనుమతి లేదని, మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

నిజాయితీ, నిబద్ధతతోనే అధికారులకు గుర్తింపు



బదిలీపై వెళుతున్న ఎంపీడీవోను, ఎస్ఐని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 19: ప్రభుత్వ అధికారులు నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని భూదాన్‌పోచంపల్లి ఎంపీపీ మాడ్గుల ప్రభాకరరెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి అన్నారు. భూదాన్‌పోచంపల్లి ఎంపీడీవోగా పనిచేసిన ఎ.బాలశంకర్, ఎస్ఐగా పనిచేసిన విక్రంరెడ్డి ఇటీవల బదిలీ కాగా, వీరికి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించి అధికారుల సేవలను కొనియాడారు. వారి పదవీకాలంలో మరిన్ని ఉన్నత పదవులు పొంది అందరి మన్ననలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాపర్తి భాస్కర్, సూపరింటెండెంట్ చంద్రమౌళి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశంయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.